ప్రజాశక్తి
బుధవారం 7 ఫిబ్రవరి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

కాల్వల్లో వ్యర్థాల మేట

- చేపలు, మాంసం, కూరగాయ మార్కెట్ వ్యర్థాలు కాలువల్లోకి చేరుతున్న వైనం
- దిగువ ప్రాంతాల తాగునీటి అవసరాలకు ప్రమాదం

ప్రజాశక్తి-తెనాలి

కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో ముచ్చటగా ప్రవహించే మూడు కాల్వలు వ్యర్థాలతో నిండి పోతున్నాయి. కూరగాయలు, మాంసం, చేపల మార్కెట్ల నుంచి వెలువడే వ్యర్థాలకు తోడు కాల్వ అంచున ఉన్న రోడ్లలో నిర్వహించే వ్యాపార కూడళ్ల వ్యర్థాలు కూడా కాల్వల్లోకి చేరుతున్నాయి. క్లీన్ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛతెనాలి, స్వచ్ఛసర్వేక్షణ్ ఇలా ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా పట్టణంలో కొన్నిచోట్ల పరిస్థితిలో మార్పు రావటంలేదు. తెనాలి పట్టణంలోంచి ప్రవహించే ఈ మూడు కాల్వల ద్వారా కృష్ణా డెల్టా ప్రాంతంలోని చివరి ప్రాంతాలకు సాగు, తాగునీటి అవసరాలకు ఈ నీటినే ఉపయోగిస్తారు. తాగునీరు కలుషితమైతే ఎంత ప్రమాదమో తెలియంది కాదు. కాల్వల్లో చేరుతున్న వ్యర్థాలు దిగువ ప్రాంతాల వారి తాగునీటి అవసరాలకూ విఘాతమే.

తెనాలి పట్టణం మధ్యగా మూడు కాల్వలు ప్రవహిస్తుంటాయి. వీటిని తూర్పు, పడమర, మధ్య (నిజాంపట్నం) కాల్వలుగా పిలుస్తారు. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో సాగు, తాగు నీటి అవసరాలకు ఈ కాల్వలే ఆధారం. గుంటూరు, బాపట్ల జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాలో కూడా ఈ కాల్వలు విస్తరించి ఉన్నాయి. ఈ కాలువల ద్వారా కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో ఉన్న దాదాపు ఐదులక్షల ఎకరాలు సాగు నీరు అందుతుంది. అదే విధంగా దిగువ ప్రాంతాల్లో కొంత మేర ఇదే నీటి ద్వారా చెరువులు నింపుకుని, తాగునీటి అవసరాలకు ఉపయోగిస్తుంటారు. ఈ నేపథ్యంలో కాల్వల్లో వ్యర్థాలను వేయరాదంటూ పురపాలక సంఘం ఆధ్వర్యంలో క్లీన్ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ తెనాలి, స్వచ్ఛ సర్వేక్షణ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. వ్యాపార కూడళ్లు, గృహ సముదాయాలు, ఇతర సంస్థల నుంచి వెలువడే వ్యర్థాలకు డస్ట్ బిన్లు ఉపయోగించాలని, వ్యర్థాలను చెత్త సేకరణ వాహనాలకు అందించాలని నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాల్వల్లో వ్యర్థాలను వేయటం ద్వారా అవి పూడికుపోయి, మురుగనీటి

▶ 2లో



డిఆర్ఎంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

డిఆర్ఎంను కలిసిన అఖిలపక్షం, బాధితులు

ఇళ్లు తొలగించకుండా ఆదేశాలివ్వాలని వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలో రైల్వే స్థలాల్లో ఉంటున్న పేదల ఇళ్లను తొలగించొద్దని అఖిలపక్ష పార్టీల నేతృత్వంలో పేదలు మంగళవారం విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రత్యామ్నాయం స్థలాలు చూపించి ఇళ్లు నిర్మించే వరకు తమ ఇళ్ల తొలగింపు నిలిపేయాలని, ఈ మేకు కిందిస్థాయి అధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు. పట్టణంలోని సలాం సెంటర్, రన్నింగ్ రూమ్ సెంటర్, పోతురాజుస్వామి గుడి, ముగ్గురోడ్డు, లంబాడీపేట, సీతానగరం తదితర ప్రాంతాల్లో సుమారు 900 మంది పేదలు రైల్వే స్థలాల్లో నివాసం ఉంటున్నారని తెలిపారు. గతంలో పంచాయతీ, మున్సిపల్ పాలకవర్గం తాగునీరు, రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించిందని వివరించారు. ఇప్పటికిప్పుడు ఖాళీ చేయాలంటే పేదలు తీవ్ర ఇబ్బందులు పడతారని డిఆర్ఎంకు తెలిపారు. డిఆర్ఎం

▶ 2లో

విషపు టీ తాగిన ఘటనలో మరో కుమారుడు, తల్లి మృతి

నాలుగుకు చేరిన మృతుల సంఖ్య - విషమంగా రవినాయక్ ఆరోగ్యం

వార్త మెయిన్‌లో

మాట్లాడుతున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, ఆచార్య కొలకలూరి మధు జ్యోతి

కొలకలూరి రచనలు సమాజానికి దిశానిర్దేశం

వర్సిటీలో ఇనాక్ రచనలపై జాతీయ సదస్సులో వక్తలు

వార్త మెయిన్‌లో

ఎన్నికలగానే వరికపూడిశెల

ప్రాజెక్టు పనులకు నిధుల కోసం నేడు విజయవాడలో ధర్నా

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికలు దగ్గరకు రాగానే ప్రధాన రాజకీయ పార్టీలకు వరికపూడిసెల ప్రాజెక్టు గుర్తుకురావడం కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతోంది. రెండు జిల్లాలు, నాలుగు నియోజకవర్గాలు, ఏడు మండలాల ప్రజలను ప్రతి ఐదేళ్లకోసారి మోసం చేస్తూనే ఉన్నారు. ఐదు లక్షల జనాభా దాహార్తిని తీర్చి, 1.30 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చే వరికపూడిసెల ప్రాజెక్ట్ సాధనకు ఆ ప్రాంత వాసులు సుమారు నాలుగు దశాబ్దాలుగా పోరాటం చేస్తూనే ఉన్నారు. ఈ ప్రాజెక్టుకు నారా చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపనలు చేసినా నేటికీ నిర్మాణానికి నోచలేదు. వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి తీరుతానని ఎన్నికల ముందు హామీనిచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా గత సిఎంల బాటే పట్టారు. గతేడాది నవంబర్ 15న

▶ 2లో

ప్రజల్ని మోసం చేస్తున్న బిజెపి

16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె - జయప్రదం చేయాలని ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామీణ బంద్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నాయకులు

ఎన్నికల నాటి హామీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విస్మరించి ప్రజల్ని మోసం చేస్తోందని, పైగా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు కుట్రలు చేస్తోందని వివిధ సంఘాల నాయకులు విమర్శించారు. 16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె జయప్రదం కోసం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులో ఉన్న సిపిఎం కార్యాలయంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మె కరపత్రం ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్‌లు తెచ్చిందని మండిపడ్డారు. రైతు ఉద్యమానికి తలవంచి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసినా వాటిని దొడ్డిదారిన అమలు చేయాలని చూస్తోందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలుచ్చి నిత్యావసర వస్తువులపై జీఎస్టీ పేరుతో పన్నులు పెంచుతున్నారని మండిపడ్డారు. బిజెపి పాలనలో దేశవ్యాప్తంగా 1.50 మంది

▶ 2లో

అధికారులతో సమీక్షిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

పకడ్బందీగా ఇంటర్, టెన్త్ పరీక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వచ్చే నెల 18 నుండి 10వ తరగతి పరీక్షలు, 19వ తేదీ నుండి ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో వాటిని పాదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. అదేవిధంగా ఈనెల 11 నుంచి 20 వరకు 84 కేంద్రాల్లో నిర్వహించే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు సదుపాయాలన్నీ ఏర్పాటు చేయాలన్నారు. మంగళవారం నరసరావుపేటలోని కలెక్టర్ ఛాంబర్ నుండి ప్రధానోపాధ్యాయులు, మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే

▶ 2లో

నీ శవం నుండైనా డబ్బు వసూలు చేస్తాం

ఫైనాన్స్ సంస్థ బెదిరింపుతో టైలర్ ఆత్మహత్యాయత్నం

వార్త మెయిన్‌లో

నేడు నరసరావుపేట నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి అధినేత చంద్రబాబు భార్య భువనేశ్వరి బుధవారం నరసరావుపేట నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 'నిజం గెలవాలి' యాత్రలో భాగంగా నరసరావుపేట మండలం ములకలూరు, పాలపాడు గ్రామాల్లో రొంపిచర్ల మండలం అన్నవరంలో ఆమె పర్యటిస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన వారి కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తారని నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవిందబాబు తెలిపారు.

డిఆర్‌ఎంను కలిసిన అఖిలపక్షం, బాధితులు

(మొదటి పేజీ తరువాయి)

స్పందిస్తూ జిల్లా కలెక్టర్‌ను కూడా అఖిలపక్ష నాయకులు కలిసి అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితిని వివరించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సీనియర్ నాయకులు జొన్నా శివశంకరావు, రూరల్, పట్టణ కార్యదర్శులు డి.వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, నాయకులు కె.బాబూరావు, ఎస్‌కె సుబాని, సిపిఐ నాయకులు టి.వెంకటయ్య, వైసిపి జిల్లా కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకటరామిరెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎం.ప్రకాష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సామ్యేలు, టిడిపి నాయకులు కె.మల్లేశ్వరరావు, టి.దుర్గారావు, మరియన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్నికలగానే వరికపూడిశెల

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టుకు శంకుస్థాపన చసినా నిర్మాణానికి ఒక రూపాయి కూడా కేటాయించలేదు.

ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ వరికపూడిసెల జలసాధన కమిటీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా పోరాటం జరుగుతోంది. గతనెల 27న పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టగా పెద్ద ఎత్తున రైతులు హాజరై వినతిపత్రం ఇచ్చారు. పనుల కోసం అసెంబ్లీ సమావేశాల్లో రూ.3500 కోట్లు కేటాయించి, తొలిదశ రూ.1600 కోట్లు ఇవ్వాలని, అటవీ శాఖకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.14.60 కోట్లు తక్షణమే చెల్లించాలని జలసాధన కమిటీ నాయకులు గతనెల 29న రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు విన్నవించారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకూ విన్నవించారు. అయినా సానుకూల సంకేతాలు మాత్రం రావడం లేదు. ఈ నేపథ్యంలో బుధవారం విజయవాడలోని అలంకార్ థియేటర్ ఎదుట ధర్నా చౌక్‌లో ధర్నాకు జలసాధన కమిటీ పిలుపునిచ్చింది. ధర్నాకు అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని జలసాధన కమిటీ నాయకులు భూక్య రాంజీ నాయక్, మేడం బక్కిరెడ్డి, బత్తుల వీరయ్య, తంగిరాల అనంతరామిరెడ్డి, పల్నాడు శ్రీను కోరారు.

పకడ్బందీగా ఇంటర్, టెన్త్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలు 48 సెంటర్లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా 30,180 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షలు 127 సెంటర్లలో నిర్వహిస్తుండగా 29244 మంది హాజరవుతారని తెలిపారు. ప్రశ్నాపత్రాలను ఆన్సర్ షీట్లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను పటిష్టంగా ఉంచాలన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లు ఉండకుండా చూడాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు సమాచారాన్ని అందించేలా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి అందులో అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, విద్యాశాఖ సంబంధించి శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు ఏం నెరవేర్చారో ఎమ్మెల్యే చెప్పాలి : మక్కెన

ప్రజాశక్తి - వినుకొండ

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమేర నెరవేర్చారో సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం తన నివాసం వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్ఎస్పి కాలనీలో క్వార్టర్స్ ఆక్రమించి బంగ్లాలు కట్టినట్లు తనపై ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు సరికాదన్నారు. నాడు మావోయిస్టు నుండి తనకు ప్రాణాపాయం ఉందని ఇంటెలిజెన్స్ పోలీస్ విభాగం సూచన మేరకు ఎన్ఎస్పీ కాలనీలో స్థలం కేటాయించారని, నెలకు రూ.1500 ఎన్ఎస్‌పికి అద్దె చెల్లిస్తూ సొంత ఖర్చులతో బాగుచేసుకుని రాజు ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగిన వీరపనేని ఎలమందరావుకు సొంత ఇల్లు లేకపోవడంతో ఎన్ఎస్పి క్వార్టర్స్‌లో అద్దె చెల్లిస్తూ నివాసం ఉన్నారని చెప్పారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్, వరికపూడిసెల, లిఫ్ట్ ఇరిగేషన్ తదితర హామీలు ఎందుకు నెరవేర్చలేదో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి మూగచింతలపాలెం డీపీ కట్టునుండి పైప్‌లైన్ నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించారని చెప్తున్న ఎమ్మెల్యే జీవో ప్రజలకు చూపాలని కోరారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు సంస్కారం, సభ్యత తెలుసుకొని ప్రజలతో మెలగాలని హితవు పలికారు. ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన నన్నపనేని సుధా భర్త సతీష్‌రెడ్డిని, రైతు నరేంద్రను అవమానపరచడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. తన హయాంలో వినుకొండ నియోజకవర్గాన్ని రూ.400 కోట్లతో అభివృద్ధి చేశానన్నారు.

ఇరుకుపాలెంలో కన్నా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ముప్పాళ్ల: మండలంలోని ఇరుకుపాలెంలో టిడిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలన అందిస్తున్నారని, వ్యవస్థలను నాశనం చేశారని విమర్శించారు. పన్నులు, విద్యుత్ చార్జీల మోత మోగించాడన్నారు. ఇసుక అమ్ముతూ దోచుకుంటున్నారనీ, నాసిరకం మద్యం అధిక ధరలకు అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, శిరిగిరి వెంకట్రావు, అనన్య హస్పిటల్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, రావిపాటి మధుబాబు, దరువూరి శ్రీను,శిరిగిరి పవన్, మైనారిటీ సెల్ మాబుసుభాని, లీలాఫర్, మౌలాలి, కందుల జార్జ్, మనోజ్, చంద్రశేఖర్, చిన్న సీతారామయ్య పాల్గొన్నారు.

ప్రజల్ని మోసం చేస్తున్న బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధానికి నిధులు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక నిధులు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసాన్ని విస్మరించిందని అన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వకపోగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణకు కుట్రలు పనుతోందన్నారు. నానాటికి సంక్షోభంలో కూరుకుపోతున్న వ్యవసాయ రంగాన్ని కాపాడాలన్నా, వ్యవసాయం రైతులకు లాభసాటి కావాలన్నా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ద్వారానే సాధ్యమవుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కేరళ రాష్ట్ర తరహాలో ఆంధ్ర రాష్ట్ర రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ చేసి రుణ ఉపశమన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్లు నిధులు కేటాయించి ఏడాదికి 200 రోజులకు పని దినాలు, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు ఆహార భద్రత చట్టాన్ని పటిష్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించి స్మార్ట్ మీటర్ల బిగింపు వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగింపు ఆపాలని కోరారు. బంద్, సమ్మె జయప్రదం కోసం 10వ తేదీనాటికి అన్ని నియోజకవర్గాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, 13, 14 తేదీల్లో ప్రచారం, 16న పట్టణ, మండల కేంద్రాల్లో ఎద్దుల బండి, ట్రాక్టర్లతో ప్రదర్శనలు చేయాలని సమావేశం నిర్ణయించింది. సమావేశంలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు కార్యదర్శుల కె.రామారావు, వై.రాధాకృష్ణ, ఆలిండియా కిసాన్ సభ రాష్ట్ర నాయకులు టి.ఆంజనేయులు, భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ, పిడిఎం జిల్లా నాయకులు మస్తాన్‌వలి, ఎన్.రామారావు కెఎన్‌పిఎస్ నాయకులు కృష్ణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు కె.ఏడుకొండలు, ఎఐటియుసి నాయకులు రంగయ్య, ఎబిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.అంజమ్మ, భారత్ బచావో నాయకులు వి.కోటనాయక్ పాల్గొన్నారు

రెండు భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని చీకటీగలపాలెంలో గ్రామ సచివాలయం, అర్.బి.కే నూతన భవనాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం ప్రారంభించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం వైసిపి కృషి చేస్తుంటే, అబద్ధపు ప్రచారంతో బురద చల్లే ప్రయత్నం చేస్తోంది పెత్తందారి వ్యవస్థ అని విమర్శించారు.

నేడు డయల్ యువర్ కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి బుధవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయ వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. ప్రజలు 08647-252999 నెంబర్ కు డయల్ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ శివశంకర్ తెలిపారు.

కొండవీడుకోటను సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-యడ్లపాడు

కొండవీడుకోటను పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ నెల 10, 11 తేదీలలో కొండవీటి ఫెస్ట్ -2024 పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతోటి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొండవీడు కోటను సందర్శించి ఫెస్ట్-2024 సంబంధిత ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిరైడ్‌కి సంబంధించి హెలిపాడ్ నిర్మాణం, హాట్ బెలూన్ ఏర్పాట్లు, హార్స్ రైడింగ్, పారా మోటరింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు వేదిక ఏర్పాటు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, సైకత శిల్ప ఏర్పాటుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్ప శ్రీ, జిల్లా అధికారులు జోసెఫ్ కుమార్, బాలు నాయక్, మురళి, బెన్నీ, అటవీ శాఖ అధికారి రామచంద్రరావు వివిధ శాఖ అధికారులు, కొండవీటి కోట అభివద్ధి కమిటీ సభ్యులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాల్వల్లో వ్యర్థాల మేట

ముస్సిపల్ మార్కెట్ వద్ద కాలువలో వ్యర్థాలు

(మొదటి పేజీ తరువాయి)

పారుదలకు విఘాతం కలిగిస్తాయని, తద్వారా అనేక పరిణామాలు ఎదురౌతాయని హెచ్చరిస్తూనే ఉన్నా పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో మార్పేమీ రావడం లేదు.

కాల్వల్లో మేట వేస్తున్న వ్యర్థాలు

తూర్పు, పడమర, మధ్య కాల్వల వెంట ఉన్న రోడ్లలో టిఫిన్ సెంటర్లు, టీస్టాల్స్, ఇతర వ్యాపార కూడళ్లు నిర్వహిస్తున్నారు. దీనికి తోడు కూరగాయలు, మాసం, చేపల మార్కెట్లు, కాల్వల వెంట నిర్వహించే వ్యాపార కూడళ్ల నుంచి వెలువడే వ్యర్థాలను కాల్వల్లో పడేస్తున్నారు. మార్కెట్‌లో కుళ్లిపోయిన కూరగాయ వ్యర్థాలు, మాసం, చేపల మార్కెట్ల నుంచి వెలువడే వ్యర్థాలను అధికశాతం కాల్వల్లో పడేస్తున్నారు. ప్రధానంగా తూర్పు కాలువలో వ్యర్థాలు మేట వేస్తున్నాయి. పట్టణంలో తెనాలి-విజయవాడ రోడ్డులో బస్టాండ్ నుంచి పెట్రోల్ బంకు వరకూ చేపల విక్రయాలు విరివిగా నిర్వహిస్తున్నారు. ఈ వ్యర్థాలను కూడా తూర్పు, మధ్య కాల్వల్లోనే పడేస్తున్నారు. కాల్వల్లో ప్రస్తుత నీటి ప్రవాహం తక్కువగా ఉన్న నేపథ్యంలో చెత్త గుట్టలు గుట్టలుగా కనిపిస్తోంది. అదే కాల్వలు నిండుగా ప్రవహిస్తున్న తరుణంలో అవి కనిపించే అవకాశం కూడా ఉండదు. సాగుకు నీరు విడుదల చేసినా దిగువ ప్రాంతానికి నీరు వెళ్లేందుకు ఈ వ్యర్థాలు అడ్డంకిగానే ఉంటాయి. దిగువ ప్రాంతం వారు తాగునీటికి కూడా ఉపయోగిస్తున్న నేపథ్యంలో నీటి కాలుష్యాన్ని అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఇప్పటికైనా కాల్వల్లో మేట వేసిన వ్యర్థాల తొలగింపునకు, తాగునీటి కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్త వంతెన వద్ద కాలువలో వేసిన చెత్తచెదారం

స్వీయనియంత్రణా నైపుణ్యాలను మెరుగుపరిచేదే విద్య

బాలకుటీర్ చేతన చౌడవరంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - గుంటూరు

స్వీయ నియంత్రణ నైపుణ్యాలు మెరుగుపరిచేదే విద్యని ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కంట్యాక్స్ గుంటూరు జిల్లా అధికారి ఎంఎస్‌వి ఎం ప్రసాద్ తెలిపారు. మంగళవారం చౌడవరంలో శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ చేతన వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలగుడుగు లక్ష్మణరావు

అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆచార్య ఎన్‌జిరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ పరిశోధనా డైరెక్టర్ డాక్టర్ ఎల్ ప్రశాంతి మాట్లాడుతు కొనలేనిది విద్య, తెలివి అని, అవి ఎంత పంచితే అంత పెరుగుతాయని విద్యార్థులకు తెలియజేశారు. బాలకుటీరు వ్యవస్థాపకురాలు డాక్టర్ నన్నపనేని మంగాదేవి మాట్లాడుతూ పిల్లల్లోని నిగూఢమైన శక్తులను వెలికి తీసేలా విద్య ఉండాలని, దానిని బాలకుటీర్ అందిస్తుందని తెలియజేశారు. సీఈవో దుర్గా రఘురాం మాట్లాడుతూ భవిష్యత్తులో బాలకుటీర్ చేయబోయే వినూత్నమైన కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో బాలకుటీర్ ఆత్మీయులు కళ్యాణ్ రామ్, విజయ, బాలకుటీర్ వైస్ ప్రెసిడెంట్ రావెల సాంబశివరావు,చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి, సహకార్యదర్శి జయశ్రీ, ప్రిన్సిపల్స్ యం.డి. నస్రీన్, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

తురుమెళ్లలో వైసిపి, టిడిపి గ్రూపుల ఘర్షణ

ఒక్కరికి తీవ్రగాయాలు - గ్రామంలో పోలీస్ పికెటింగ్

ప్రజాశక్తి-రొంపిచర్ల

సార్వత్రిక ఎన్నికలు సమీపించటంతో గ్రామాలలో రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది. ప్రధాన రాజకీయ పార్టీలు అయిన వైసిపి, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. ఈ నేపథ్యంలో మండలంలో తురుమెళ్ళ గ్రామంలో వైసిపి, టిడిపి వర్గాల మధ్య మంగళవారం ఘర్షణ జరిగి ఒకరికీ తీవ్ర గాయాలు అయినాయి. పోలీసులు తెలిపిన వివరాలు .. మండలంలో తురుమెళ్ళ గ్రామంలో గత ఏడాది డిసెంబర్ 31న ఫ్లెక్సీ బ్యానర్ల విషయమై వైసిపి, టిడిపి మధ్య వివాదం జరిగింది. సమాచారము తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామానికి వెళ్లి ఇరు పార్టీలకు చెందిన కొంత మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఆ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గొల్లపూడి శ్రీనివాసరావు కూలీ పనుల నిమిత్తం మంగళవారం నరసరావుపేటకు బైక్ మీద వెళ్ళుతున్నారు. మార్గ మధ్యంలో మండలంలో విప్పర్లపల్లి గ్రామ సమీపంలో కి రాగానే వైసిపి కి చెందిన గొల్లపూడి రామారావు, గొల్లపూడి కొండయ్య, తురుమెళ్ళ చెంచారావు, తురుమెళ్ళ కోటేశ్వరరావు లు ఆటోలో వచ్చి ముందు వెళ్ళుతున్న శ్రీనివాసరావు బైక్ ను ఢీకొట్టారు. బైక్ మీద నుండి క్రింద పడిన శ్రీనివాసరావు పై వారు మారణాయుధాలతో దాడి చేయడం వలన అతనికి తీవ్రగాయాలు అయినాయి. ప్రజలు రాకను గమనించి వారు ఆటోను అక్కడే వదిలి పరారు అయ్యారు. అనంతరం సమాచారం తెలుసుకున్న ఎస్ ఐ కె.పి.రవీంద్ర పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సంఘటనా స్థలంలో తీవ్ర గాయాలు పాలై అపస్మారక స్థితిలో ఉన్న శ్రీనివాసరావును చికిత్స నిమిత్తం నరసరావుపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు క్షతగాత్రుడు శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కె.పి.రవీంద్ర తెలిపారు. ఈ సంఘటన రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

నిబంధనలను పాటిస్తూ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించా

ప్రజాశక్తి మంగళగిరి

రూల్‌ని మనం కాపాడితే ఆ రూల్ మనల్ని రక్షిస్తుంది. నేను ఈ సిద్ధాంతాన్ని నమ్మి ఉద్యోగ బాధ్యత నిర్వర్తించా. రాజీ లేకుండా నిబంధనల ప్రకారం పని చేశా.అని జీవి రాంప్రసాద్ అన్నారు. మంగళగిరి తహసిల్దార్‌గా పని చేసిన జీవి రాంప్రసాద్ ఇటీవల విజయవాడలోని పర్యాటక విభాగానికి బదిలీ అయ్యారు. అక్కడి నుంచి సచివాలయంలోని ఎన్నికల విభాగంలో డిప్యూటేషన్ పై నియమితు లయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది జీవి రాంప్రసాద్ కు మంగళవారం రాత్రి మంగళగిరి పట్నంలోని వైష్ణవి, వైదేహి కళ్యాణ మండపంలో అభినందన సత్కార సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు నన్నపనేని నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీవి రాంప్రసాద్ మాట్లాడుతూ, ఒక వైపు ఎమ్మెల్యే ఆర్కే మరోవైపు నారా లోకేష్ పోటీ చేస్తున్న నేపథ్యంలో 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు మంగళగిరిలో తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టాలంటే ఒకింత ఆందోళనకు గురయ్యానని అన్నారు. ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించానని చెప్పారు. తనతో పాటు బదిలీపై వచ్చిన మిగిలిన నియోజకవర్గాల అధికారులు ఎన్నికల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారని అన్నారు కరోనా మొదటి దశ సమయంలో అనేకమందికి ఆసుపత్రుల్లో బెడ్లు కేటాయింపజేసి వారి ప్రాణాలు కాపాడగలిగే అవకాశాన్ని లభించిందని తెలిపారు. కరోనా సెకండ్ వేవ్ లో తాను జిల్లా నోడల్ ఆఫీసర్ గా పనిచేశానని జిల్లా వ్యాప్తంగా ఆక్సిజన్ సిలిండర్ల సరఫరా కార్యక్రమాన్ని పర్యవేక్షించే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. తన 38 ఏళ్ల సర్వీస్ లో ఉన్న సమయంలో 38 వేల మందికి ఇళ్ల పట్టాల మంజూరు పై తాను సంతకం చేయటం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది సరిపడా ఉంటే మరింత సమర్థవంతంగా పని చేయగలిగే వాడినని తెలిపారు. తహసిల్దార్ ఉద్యోగం అంటే ఎంతో పని ఒత్తిడి ఉంటుందని ఈ నేపథ్యంలో ఇక తహసిల్దార్ గా వెళ్లకూడదని నిర్ణయించుకున్నానని అన్నారు.

తాసిల్దార్ జిబి రాంప్రసాద్‌కు గజమాలతో సత్కారం

ఘన సత్కారం

రాంప్రసాద్‌ను తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు నేరెళ్ల మురళి, సంకా బాలాజీ గుప్తాలు గజ మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

కందుల మరియమ్మ మృతదేహం

పాముకాటుతో వలస మహిళా కూలీ మృతి

ప్రజాశక్తి - మాచర్ల

మిర్చి పొలంలో పని చేస్తుండగా మహిళా వలస కూలీ మృతి చెందిన ఘటన వెల్దుర్తి మండలం మొరసపెంటలో మంగళవారం జరిగింది. తెలంగాణలోని నల్గొండ జిల్లా చెన్నంపేట మండలం కంబాలపల్లికి చెందిన వలస కూలీలు ప్రతిఏటా ఆంధ్రప్రదేశ్‌లోని వెల్దుర్తి మండలం చుట్టుపక్కల గ్రామాలకు ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో మిర్చి కోతలకు వస్తుంటారు. పనులు పూర్తయ్యే వరకూ ఇక్కడే ఉంటారు. ఈ ఏడాది కూడా కంబాలపల్లి నుండి 25 మంది దళిత కుటుంబాలకు చెందిన వారు మొరసపెంట గ్రామానికి మిర్చి కోతలకు 20 రోజుల క్రితం వచ్చారు. వీరిలో కందుల మరియమ్మ (45), ఆమె కుమార్తె, అల్లుడు కూడా ఉన్నారు. ఈ క్రమంలో మంగళవారం పొలంలో మిరపకాయలు కోస్తుండగా పాము కరిచిందంటూ మరియమ్మ అరుస్తూ కింద పడిపోయారు. వెంటనే ఆమెను సమీప గ్రామమైన కళ్లకుంటకు ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. అనంతరం 108 ద్వారా మాచర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించగా పోలీసులు కేసు నమోదు చేశారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కాగా కుమార్తెలిద్దరికీ వివాహాలయ్యాయి. భర్త కొన్నేళ్ల క్రితమే చనిపోయినట్టు బంధువులు తెలిపారు.

అనారోగ్య బాధితులకు కాట్రగడ్డ బాబు వితరణ

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలోని పలువురు అనారోగ్య బాధ్యతలకు, వైద్య ఖర్చుల నిమిత్తం టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు ఆర్థిక సహాయాన్ని మంగళవారం టిడిపి నాయకులతో కలసి, అందజేశారు. వడ్డేశ్వరం దాస్ కు 10000, షేక్ బాబు వలికి 10000, సయ్యద్ సలీం కు 10000 మొత్తం 30 వేలను టిడిపి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, వడ్డేశ్వరం అబ్రహం, చావలి సురేష్, జోరుగా దాసు, షేక్ ఇమాంస, కొడవటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడే విజయ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - చేబ్రోలు : చేబ్రోలులో నూతనంగా బుధవారం విజయ హాస్పిటల్ ప్రారంభించనున్నట్లు డాక్టర్ జాన్ సామ్యూల్ ఓ ప్రకటనలో తెలిపారు. హాస్పటల్లో ఎమర్జెన్సీ కేసులు 24/7 అన్నివేళలా చూడబడినని అన్నారు. స్త్రీల వైద్య నిపుణులు ప్రతిరోజు అందుబాటులో ఉంటారని, ఎముకలు కీళ్ల నరాలు, కండరముల బలహీనతకు ఆధునిక పద్ధతిలో చికిత్స, ఫిజియో థెరఫీ ఇంటి వద్దనే చేస్తామన్నారు. డిజిటల్ ఈ ఈ జి, ఎన్ సి ఎస్,/ఈ ఎన్ ఎం జి పరీక్షలు అందుబాటులో ఉంటాయని, హెచ్‌ఐవి కేసులకు ప్రత్యేక చికిత్స చేస్తామన్నారు. ఆసుపత్రి ఫోన్ నెంబర్లు 9490992555, 08644-314842 తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE IIISENIOR CIVIL JUDGE AT SECUNDERABAD
E.P. NO. 42 OF 2022

Between:
Sri K.Bhaskar ... Decree Holder.
And
Sri B.Vijay Prasad ... Judgment Debtor.

To
Sri B.Vijay Prasad, S/o.Late Vijaya Rao, aged 58 years, Occ: Railway Emplyoee, H.No.23/1, Jandhyalavari Street, Ramalingwshwarapeta, Tenali, A.P.-522201

NOTICE

Please take notice, the above namedDecree Holder filed E.P. No. 42 of 2022 against the Judgment Debtor. The aboveJudgment Debtor is avoiding to receive the notices of this Hon'ble Court. The Hon'ble Court ordered notices to you by way of Publication and the same is posted on 13.02.2024 at 10:30am for your appearance. Such person shall present or represented by any Advocate on the said date and otherwise the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)

D. Vishal Anand,
Tharun Raj.
Advocates
2-2-147/A, First Floor,
Above UCO Bank, M.G. Road,
Secunderabad
9246102037

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST. JUDGE::GUNTUR
M.V.O.P.No: 23 / 2023

Between:
TirividulaSuresh ... Petitioner
And
Kakumanu Venkatesh & Others ...Respondents

To,
R-1: Kakumanu Venkatesh, S/o. Nageswara Rao,R/o.Door No:10-65-4, Amaravathi Plots, Tenali, Guntur Dist. (Owner of the Hire APSRTC Bus Bearing No: AP 07 TG 6129)
R-3: Vasrddy Sai Krishna, S/o. Sidda murthy, R/o.Door No:10-94, Kothapet, Guntur - 522001(Driver of the Hire APSRTC Bus Bearing No: AP 07 TG 6129)

పై నెంబరు O.P. ని పిటీషనర్ యాక్సిడెంటులో తనకు కలిగిన గాయములకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 1&3 వ రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:23-02-2024 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 23-02-2024

మానం నాగేశ్వరరావు,
ఐనంపూడి రాంబాబు,
పిటీషనర్ తరపు అద్వకేట్స్,
గుంటూరు, సెల్: 9182089500

పురపాలక సంఘ కార్యాలయము, సత్తెనపల్లి

ఆర్.ఓ.సి.నెం.113/2021/ఎ1 తేది : 02-02-2024

షాపు రూముల బహిరంగ వేలము ప్రకటన

సత్తెనపల్లి పురపాలక సంఘ పరిధిలో గల మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెలిపిన షాపు రూములు నిర్ణయించిన నెలసరి అద్దెపై బహిరంగ వేలమును తేది : 16-02-2024న శుక్రవారం ఉదయం 11-00 గం.లకు మునిసిపల్ కార్యాలయము నందు మునిసిపల్ కమీషనరు గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన అధికారి వారిచేగానీ బహిరంగ వేలము నిర్వహించబడును. **1) ఎన్‌టిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి** షాపు నెంబర్లు 2,6,7,9,23,24,26,30,32 మరియు 35లు 6వ నెం. వికలాంగులు (PHC)లకు మరియు 2వ నెంబర్ ఎస్.సి.లకు కేటాయింపు చేయబడినవి. **2) యర్రం వెంకటేశ్వరరెడ్డి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ :** షాపు నెంబర్లు 14,15,17 మరియు 18 (14వ నెం. బి.సి. (సొసైటీ) వారికి కేటాయింపు చేయబడినవి) **3. వావిలాల గోపాలకృష్ణయ్య మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ :** షాపు నెంబర్లు 1,2,3,4 మరియు 5 (4వ నెం. బి.సి.(సొసైటీ) మరియు 2వ నెం. ఎస్.సి.లకు కేటాయింపు చేయబడినవి) **4) శ్రీమతి గంటా సరస్వతి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ :** షాపు నెంబర్ 2 **5) రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ నందలి షాపు నెంబర్లు** 3,5,14,15,17,19,28,30,32,33,38,39,41,43,44,58 మరియు 59 జనరల్ కేటగిరి, 18,29 మరియు 61 షాపులు ఎస్.టి. కేటగిరి, 20,27 మరియు 40 షాపులు ఎస్.సి. కేటగిరి మరియు 42వ నెంబరు వికలాంగులు (PHC)లకు కేటాయించబడినది. సదరు బహిరంగ వేలమునకు సంబంధించిన పూర్తి వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ విభాగం నందు అడిగి తెలుసుకొన వచ్చును.

సం/- కొమిలి షమ్మి, కమీషనరు,
సత్తెనపల్లి పురపాలక సంఘం

టెండరు నోటీసు

ది. సాల్వేషన్ ఆర్మి ఇవాంజిలీన్ బూత్ హాస్పిటల్ (అమెరికన్ హాస్పిటల్)లో గల పురాతన భవనాలు పగలగొట్టి అందులో ఉన్న రబ్బిష్ కలపతో సహా తీసి వేయుటకు సిల్ట్ టెండరును ఆహ్వానిస్తున్నారు. మరియు హాస్పటల్ నందు గల పాత ఐరన్ కొరకు కూడా సిల్ట్ టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు. పైన తెలుపబడిన రెండు టెండర్లను విడివిడిగా ఆహ్వానిస్తున్నారు. ఈ టెండర్లను ఆసక్తి కలిగినవారు ఈ అడ్రస్‌కు అడ్మినిస్ట్రేటర్స్ అమెరికన్ హాస్పిటల్, జి.బి.సి రోడ్డు, పొన్నూరు నందు 20-2-2024 టెండర్‌లను సీల్డ్‌కవర్‌లో పెట్టి అందించగలరు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్-7981481724

హామీల అమలుకు జీవోలివ్వండి

- మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికుల డిమాండ్
- నిరసన ప్రదర్శన, కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

సమస్యల పరిష్కారం కోసం ఇటీవల సమ్మె చేసిన తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా జీవోలు విడుదల చేయాలని మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మంగళవారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయం వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలపై 9 మంది అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్టును బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. 16 రోజులపాటు పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేస్తే దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపిందన్నారు. కార్మికులకు రూ.21 వేలు వేతనం, స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలు, క్లీన్ ఎన్విరాన్మెంట్ కార్మికులకు రూ.21 వేలు, హెల్త్ అలవెన్స్, పారిశుధ్య విభాగం డ్రైవర్లకు రూ.24,500, కార్మికులు మరణిస్తే మట్టి ఖర్చులు రూ.20 వేలు, కరోనా సమయంలో పనిచేసిన కార్మికులకు పని భద్రత కల్పిస్తూ రూ.15 వేల వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సమ్మె కాలానికి వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని వివరించారు. అయితే వాటిలో ఏ ఒక్క హామీనీ ఇంకా అమలు చేయలేదని అన్నారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.75 వేలు, సాధారణ మతికి ఎక్స్‌గ్రేషియా రూ.2 లక్షలు, ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.7 లక్షలు, పర్మినెంట్ కార్మికులకు జిపిఎఫ్ ఖాతాలు తెరవడం, మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తదితర డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని, దీనిపై సత్వరమే జీవోను విడుదల చేసి అమలు చేయాలని కోరారు. లేకుంటే మరోసారి పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వి.చంద్రకళ, ప్రధాన కార్యదర్శి ఎ.సాల్మన్, నాయకులు విజయలక్ష్మి, మార్తమ్మ, బి.మల్లయ్య, పి.ఏసు, వెంకయ్య, సీతారామయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు, నాయకులు

రక్తదానంతో ఆరోగ్యం మరింత మెరుగు

రక్త దానం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్త దానం పట్ల అపోహలు వీడి ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని మేదరమెట్ల అంజమ్మ మస్తానయ్య (ఎంఎఎం) కళశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు అన్నారు. నరసరావుపేట మండలంలోని కేసనపల్లి పరిధిలో గల ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో రోటరీ క్లబ్ చిలకలూరిపేట, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం జరిగింది. శిబిరాన్ని ప్రారంభించిన రామశేషగిరిరావు మాట్లాడుతూ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు సకాలంలో రక్తం అందకపోతే ప్రాణ నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయన్నారు. రక్తదానం చేయడం శరీరంలో కొత్త రక్తం తయారవుతుందని, ఆరోగ్యం మెరుగు పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు కాపు వెంకట్రావు, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ టి.యశ్వంత్‌రెడ్డి, కార్యదర్శి ఆళ్ల వేమనరెడ్డి, కళాశాల డైరెక్టర్ డి.శ్రావ్య, ప్రిన్సిపల్ ఎం.ప్రసాదరావు, కృష్ణవేణి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రామారావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ల కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

'ఇవాల్యుయేషన్ ఆఫ్ మనీ'కి బహుమతి

బహుమతిని అందుకుంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని తయారు చేసిన ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి లభించింది. గుంటూరుకు చెందిన ఫైనాన్షియల్ లిటరసీ ప్రోగ్రాం సంస్థ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థాయిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన ఫైనాన్షియల్ ప్రాజెక్టు ఎగ్జిబిషన్‌లో సత్తెనపల్లి విద్యార్థులు ప్రదర్శించిన ఇవాల్యుయేషన్ ఆఫ్ మనీ అనే ప్రాజెక్టు ద్వితీయ బహుమతికి ఎంపికైంది. ప్రాజెక్టును కళాశాల విద్యార్థులు కె.శ్వేతా నందిని, బి.సిరి, డి.సూర్యతేజ, జి.పవన్ రూపొందించారు. కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపల్ జెడ్.ఎస్.రామచంద్ర రావు అభినందించారు. ప్రాజెక్టు రూపకల్పనలో విద్యార్థులకు సహకరించిన అధ్యాపకులు వై.శ్రీలక్ష్మి, షేక్ ముంతాజ్, ఎ.సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు.

నకరికల్లు దహశీల్దార్‌గా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - నకరికల్లు

నకరికల్లు నూతన తహశీల్దార్‌గా ఎల్.లక్ష్మీనారాయణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ఒంగోలు కలెక్టరేట్‌లో, కనిగిరిలో తహశీల్దార్‌గా పని చేశారు. ఎన్నికల సందర్భంగా చేపట్టిన బదిలీల్లో భాగంగా ఇక్కడికి బదిలీ అయ్యారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికారు.

ప్రజల ఆస్తులకు రక్షణలోని ఆ చట్టాన్ని రద్దు చేయాలి



మాట్లాడుతున్న బార్ కౌన్సిల్ సభ్యులు బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రజల స్థిరాస్థులకు చట్టబద్ధ రక్షణ లేని భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సత్తెనపల్లి బార్ అసోషియేషన్ సభ్యులు చేపట్టిన రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని బ్రహ్మానందరెడ్డి మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. నిరహార దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు చిలకా చంద్రశేఖర్, కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, బయ్యవరపు నరసింహారావు, బొక్కా సంగీతరావు, కూచిపూడి పూర్ణాకు నల్ల కండువాలను కప్పారు. గుంటూరు సీనియర్ న్యాయవాదులు నీలం రామ్మోహన్‌రావు, పాలడుగు వెంకటేశ్వరరావు, వి.వెంకటరెడ్డి, ప్రసాద్ మాట్లాడుతూ భూహక్కు చట్టం, అందులో ఉన్న ప్రమాదకర అంశాలను వివరించారు. న్యాయవాదులు పివి.నరసింహశాస్త్రి, బిఎల్.చిన్నయ్య, జి.అజయ్ కుమార్, ఎన్.వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, ఆదినారాయణ, బాబూరావు, అనిల్ కుమార్, బంకా తిరుపతయ్య పాల్గొన్నారు.

పట్టాలపై పదేళ్ల తర్వాత పూర్తి హక్కులు : జెసి

సత్తెనపల్లిలోని సచివాలయంలో రిజిస్టేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న జెసి శ్యాంప్రసాద్

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్, ముప్పాళ్ల

పేదల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చయాలని అధికారులు, సిబ్బందిని పల్నాడు జిల్లా జెసి శ్యాంప్రసాద్ ఆదేశించారు. సత్తెనపల్లి పట్టణంలోని 6వ సచివాలయంలో, ముప్పాళ్లలో రిజిస్టేషన్ ప్రక్రియను ఆయన మంగళవారం పరిశీలించారు. జిల్లాలో 92వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరవగా ఇప్పటివరకు 21వేల మందికి రిజిస్టేషన్ అయినట్లు తెలిపారు. లబ్ధిదారులు ముందుగా ఇకెవైసి చేయించుకోవాలని, అనంతరం సచివాలయంలోని విఆర్వోలు లబ్ధిదారుని పేరిట రిజిస్టేషన్ చేయించి ఇస్తారని చెప్పారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం పదేళ్ల తర్వాత వారు ఆ పట్టాలపై పూర్తి హక్కుదారులు అవుతారని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ మురళికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, ముప్పాళ్ల డిప్యూటి తహశీల్దారు లక్ష్మిప్రసాద్, ఆర్ఐలు కపిల్‌దేవ్, పవన్ కుమార్ విఆర్వో హుస్సేన్ పాల్గొన్నారు.

68 మంది కృష్ణవేణి డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - నరసరావుపేట

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు, ప్రతినిధులు

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఇంపీరియల్ ఎడ్యుకేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ (ఐఇసిఇ) కాకినాడ ఆధ్వర్యంలో మంగళవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 250 మంది హాజరవ్వగా 68 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.2.50 లక్షలని చెప్పారు. తమ కళాశాలలో విద్యతోపాటు ఉద్యోగ అవకాశాలు పొందడానికి ప్రత్యేక శిక్షణిస్తామన్నారు. ఐఇసిఇ కంపెనీ హెచ్‌ఆర్ జి.మల్లేష్, సయ్యద్ బషీర్ మాట్లాడుతూ ఎంపికైన వారు డిగ్రీ చదువు పూర్తయ్యాగా ఉద్యోగాల్లో చేరాతారని అన్నారు. ఎంపికైన వారిని ప్రిన్సిపాల్‌తోపాటు టిపిఒ ఎం.బాల కోటేశ్వరరావు, కె.సతీష్ అభినందించారు.

ఓపీఎస్‌ను అమలు చేసే పార్టీలకే మద్దతు : యుటిఎఫ్

ప్రజాశక్తి - వినుకొండ

ఓపీఎస్‌ను అమలు చేసే వారికే ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అన్నారు. యుటిఎఫ్ వినుకొండ ప్రాంతీయ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి ఆర్.అజయ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా 'ఓట్ ఫర్ ఓపీఎస్' వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఓపీఎస్‌ను అమలు చేస్తామని ప్రకటిస్తారో వారికే ఉద్యోగుల మద్దతు ఉంటుందని అన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కని సుప్రీంకోర్టు సైతం తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. పాత పింఛను కోసం దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాలు ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని విమర్శించారు. ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామన్న వారే ఇటీవల అనేక రాష్ట్రాల్లో గెలిచారనే విషయం ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.రవిబాబు, పి.ఎ.జిలానీ, ఎం.పోలయ్య, ఎ.నాగేశ్వర రావు, జి.నాగేంద్రుడు, బి.ప్రభాకరరావు, ఇ.వెంకటరెడ్డి, జె.వి.నారాయణ, డి.మస్తాన్, బి.గోవింద్ నాయక్, సిహెచ్.మల్లికార్జున, ఐ.రామిరెడ్డి, ఎ.నాగేశ్వరరావు, పి.రమేష్‌బాబు, జి.రామారావు, చిన్న కోటేశ్వరరావు, జి.ప్రసాద్, డి.రవికుమార్, గోపి, శివారెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని యుటిఎఫ్ పల్నాడు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.జిలాని అన్నారు. స్థానిక తహసీల్దార్, ఎంఈఓ, ఎంపీడీవో కార్యాలయాల 'ఓట్ ఫర్ ఓపీఎస్' పోస్టర్‌ను నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు వి.నాగేశ్వ రరావు, ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు, జ్యోతిష్, రామారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పసుపు రైతులకు న్యాయం చేయండి

అగ్ని ప్రమాదంపై విచారణ పారదర్శకంగా జరగాలి - సబ్‌కలెక్టర్‌కు రైతు సంఘం నేతల వినతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా దుగ్గిరాల అగ్ని ప్రమాద ఘటన విచారణ కమిటీ అధ్యక్షులుగా వ్యవరిస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ను రాష్ట్ర పసుపు రైతుల సంఘం నాయకులు మంగళవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అగ్ని ప్రమాద ఘటనపై విచారణ పారదర్శకంగా జరపాలని పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ కన్వీనర్ జొన్న శివశంకరరావు, వేములపల్లి వెంకటరామయ్య సబ్ కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. అగ్నికి ఆహుతైన పసుపు క్వింటాల్ కు రూ.11 వేలు నష్టపరిహారంతో పాటు పూర్తి ఇన్సూరెన్స్ కల్పించాలని, రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను, కోల్డ్ స్టోరేజ్ అద్దెలు తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వానికి నివేదించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ దుగ్గిరాల అగ్ని ప్రమాద ఘటనపై విచారణ వేగవంతం చేశామన్నారు. మార్కెటింగ్ వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి విచారణ వేగవంతం చేసే దిశగా ఆదేశాలు జారీ చేశామన్నారు. కోల్డ్ స్టోరేజ్ కు సంబంధించిన ఫైళ్లను తమ ఆధీనంలోకి తీసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసారం చేపట్టిన విచారణ వేగవంతం చేస్తామని, రైతులు ఆందోళన చెందొద్దని సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పసుపురైతుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ములకా శివ సాంబిరెడ్డి, కాజా వెంకటేశ్వరరావు, టి రమాదేవి, సోమవరపు, శేషిరెడ్డి, ఎం చంద్రశేఖరరావు, బి సురేష్, ఎన్ సురేంద్ర, ఎం ప్రదీప్ రెడ్డి తదితరులున్నారు.

తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తో మాట్లాడుతున్న పసుపు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు

తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి తాసిల్దార్‌గా కే వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్లు, ఇతర తాసిల్దార్ కార్యాలయ అధికారులు కలిసి బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో కార్యాలయ సూపరిటెండెంట్ వివి రమణ రావు, ఆర్ ఐ జి సాంబశివరావు, సర్వేయర్లు పాల్గొన్నారు.

సమ్మె ఒప్పంద జీవోల విడుదల కోసం ధర్నా

ప్రజాశక్తి - గుంటూరు

మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికై ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి ముత్యాలరావు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ సమ్మె విరమింప చేసేందుకు ప్రభుత్వం, అధికారులు చూపిన చొరవ సమ్మె కాలపు ఒప్పందాలు అమలు జీవోలు ఇచ్చే దాన్లో లేదని విమర్శించారు. రూ.21000, రూ.24500 జీతాల చెల్లింపునకు సంబంధించి జీవో ఇంతవరకు విడుదల చేయలేదని అన్నారు. సమ్మె సందర్భంగా ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్ జీతాలు చెల్లింపుకై తొమ్మిది మంది అధికారులతో కమిటీ వేశారని ఈ కమిటీ వారం రోజుల్లో రిపోర్ట్ ఇవ్వాలని ఆ మెమోలో పేర్కొన్నప్పటికీ 25 రోజులు అవుతున్న ఇప్పటివరకు ఆ కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయలేదని, వెంటనే బహిర్గతం చేసి ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్స్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె చర్చలలో మంత్రివర్గ ఉప సంఘం క్లబ్ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి జనవరి నెల ఆఖరి లోపు అధికారులు , కాంట్రాక్ట్ ఏజెన్సీ వారు యూనియన్ నాయకులతో కలిపి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నేటికీ ఆ సమావేశం జరపలేదని అన్నారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపు, యాక్సిడెంట్ ప్రమాద మరణం నష్ట పరిహారం పెంపు, సంక్షేమ పథకాల వర్తింపు తదితర ఒప్పందాలకు సంబంధించిన జీవోలు ఇవ్వాలని, అలాగే పార్కులలో పనిచేసే కార్మికులను చెత్త తరలించే వాహనాల షెడ్డులో పనిచేస్తున్న మెకానిక్కు, సూపర్వైజర్లను క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్స్ లో చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు రాచూరి వేణు, రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం (సిఐటియు) గౌరవాధ్యక్షులు యం.రవి, యూనియన్ ఇంజనీరింగ్ విభాగం కన్వీనర్ పూనేపల్లి శ్రీనివాసరావు, మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అధ్యక్షులు కె. వెంగమ్మ, తాడేపల్లి రూరల్ మున్సిపల్ కార్యదర్శి డేవిడ్, పొన్నూరు కమిటీ కార్యదర్శి మంగమ్మ, మంగళగిరి పట్టణ కార్యదర్శి పేరం పూర్ణచంద్రరావు, సిఐటియు పొన్నూరు కార్యదర్శి యన్. రమేష్ బాబు తదితరులు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో పాశం పూర్ణచంద్రరావు, కుంబా శివయ్య, సామ్రాజ్యం, వై. ప్రభుదాసు, కె.మరియదాసు, సిహెచ్ శ్రీ బాల ప్రసాదరావు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా మహేష్ కుమార్

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు ఎస్ఐగా పి మహేష్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మహేషను చేబ్రోలుకు బదిలీ చేశారు. చేబ్రోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్స్ ఎస్ఐకు అభినందనలు తెలియజేశారు.

పరీక్షలంటే భయపడొద్దు

ప్రజాశక్తి దుగ్గిరాల :గొంగళి పురుగు తనను తాను బంధించుకొని 45 రోజులు పాటు కష్టపడిన అనంతరం అందమైన సీతాకోకచిలుకగా మారి పూలపై వ్రాలి తేనే మాధుర్యాన్ని ఆస్వాదిస్తుందని, అదేవిధంగా పరీక్షలకు ముందు మిమ్మల్ని మీరు నియంత్రించుకొని పరీక్షల్లో విజయం సాధించాలని ప్రముఖ సైకాలజిస్ట్ జంపాల విశా లక్ష్మి అన్నారు. స్థానిక నిమ్మగడ్డ ఫౌండేషన్ బాలుర హైస్కూల్లో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరీక్షలు అయ్యేవరకు సెల్‌ఫోన్, టీవీ, సినిమాలు, క్రికెట్‌కు దూరంగా ఉండాలని సలహానిచ్చారు. అందరూ చదవమంటారు కానీ చదివే విధానం ప్రకారం చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. మంచి మార్కులు సాధించటానికి అవసరమైన విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభారాణి ఉమాదేవి మిక్కిలినేని గాంధీ గద్దె శ్రీనివాస్ కొత్త గిరిధర్ రావు జంపాల శివ తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌ఒకు శుభాకాంక్షలు చెబుతున్న అసోసియేషన్ నాయకులు

డిఆర్‌ఒకు ఎపిజిఇఎ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గుంటూరు

డిఆర్‌ఒగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెద్ది రోజాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను విన్నవించారు. 2024 సాధారణ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఖజానా శాఖ ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, మహిళా విభాగం నాయకులు హేమలత, షబానా సుల్తానా, నీలిమా, లీలాబాయి, ఖజానా శాఖ ఉద్యోగులు శ్రీనివాసరెడ్డి, రోజా, శర్మ, ఓపీఎస్ సాధన సమితి డిప్యూటీ కో-ఆర్డినేటర్ నాగరాజు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

16న సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి మంగళగిరి

సమావేశంలో మాట్లాడుతున్న చంగయ్య

16వ తేదీన కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగాయి సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య పిలుపిచ్చారు. మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం సిఐటియు విస్తృత సమావేశం వై కమలాకర్ అధ్యక్షతన జరిగింది. చెంగయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మోడీ ప్రభుత్వం రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. మోడీ తీసుకొస్తున్న చట్టాల వలన కార్మికుల హక్కులు కాలరాస్తున్నాయని అన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు జెవి రాఘవులు, సిఐటియు నాయకులు టి శ్రీరాములు, మున్సిపల్ యూనియన్ నాయకులు వై శివ నాగేశ్వరావు, పి పూర్ణ, ఎయిమ్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు గాలి శ్రీనివాసరావు, భావన నిర్మాణ రంగ కార్మిక సంఘం నాయకులు షేక్ జానీ భాష, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురవయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు పట్టణ నూతన కమిటీ ఎన్నికయింది. అధ్యక్షులుగా వై కమలాకర్, కార్యదర్శిగా ఎం బాలాజీ ఎన్నికయ్యారు.

సిడిఎంఎను కలిసిన అధికారులు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఆఫ్ మున్సిపల్ డైరెక్ట్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఎ) లక్తర్‌ను మంగళవారం రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పని చేస్తున్న మున్సిపల్ కమిషనర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయా అంశాల పట్ల సిడిఎంఎ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, అడిషనరల్ డైరెక్టర్ శివపార్వతి, కాకినాడ అదనపు కమిషనర్ నాగనరసింహారావు, ప్రధాన కార్యదర్శ బాలస్వామి, కోశాధికారి శివారెడ్డి, భవానీప్రసాద్, ఎం.ఏసుబాబు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి తెనాలి

స్థానిక సబ్ జైలును గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి లీలావతి మంగళవారం సందర్శించారు. ఖైదీల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన నేరాలతో మీ మీద ఆధారపడిన తల్లిదండ్రులు, భార్య, పిల్లలు ఎంతో క్షోభ అనుభవిస్తారని, ఖైదీలు జైలు జీవితంలోనే మార్పు చెందాలన్నారు. సత్రప్రవర్తన అలవాటు చేసుకోవాలన్నారు. ఖైదీలకు అందుతున్న ఆహారాన్ని, ఖైదీల గదులను పరిశీలించారు. ఆమె వెంట రెండవ అదన పు జూనియర్ సివిల్ జడ్జి జె శ్రీసీత, ప్యానల్ న్యాయ వాది కంచర్ల చంద్రశేఖర్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మహబూబ్, రజిని, సబ్ జైలర్ కృష్ణారావు ఉన్నారు.

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న జడ్జి లీలావతి

రాజధానిలో విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో భద్రతా చర్యలు కొనసాగుతున్నాయి.మంగళవారం రాష్ట్ర సర్పంచ్ ల సంఘం చలో అసెంబ్లీకి పిలుపు నివ్వడం,పోలీసుల కళ్ళు గప్పి అసెంబ్లీ వద్ద ఆందోళనకు దిగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తనిఖీలను ముమ్మరం చేశారు. సచివాలయంకు వెళ్ళే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బస్సుల్లో సర్పంచ్ ల సంఘం నాయకులు ఉన్నారేమోనన్న అను మానంతో ప్రతి బస్సు ను తనిఖీ చేశారు.విజయవాడ, అమరావతి బస్సు లను సచివాలయం వెనుక ఉన్న రోడ్డు మార్గంకు మళ్లించారు. రైతు దీక్షా శిబిరాల వద్ద పోలీసులు పహారా కాశారు. మందడం శిబిరం వద్ద సివిల్, స్పెషల్ పోలీసులు భారీగా మోహరించారు. సిఎం కాన్వాయ్ ని అడ్డుకుంటారేమోనన్న అనుమానంతో రైతులు, మహిళలను శిబిరం నుంచి బయటికి రాకుండా అడ్డుగా నిలుచున్నారు. అయినప్పటికీ సిఎం శిబిరం ముందు నుంచి వెళుతున్న సమయంలో రైతులు, మహిళలు జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. రోడ్డు పైకి వచ్చేందుకు యత్నించారు. ఇద్దరు మహిళలు రోడ్డు పై ఉండడంతో వారిని పోలీసులు శిబిరం లోపలికి పంపించి వేశారు.

బస్సుల్లో తనిఖీ చేస్తున్న పోలీసులు

కత్తి పద్మారావును దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

దళిత ఉద్యమ నేత కత్తి పద్మారావును దూషిస్తూ వీడియోలు విడుదల చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరబండి ఆంథోనీ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కత్తి పద్మారావుపై కొంతమంది ఉద్దేశ్య పూర్వకంగా శివశక్తి యూట్యూబ్ చానల్ లోకరుణాకర్, లలిత్ కుమార్, హమారా ప్రసాద్ అసభ్య పదజాలంతో వీడియోలు చేసి విడుదల చేస్తున్నారని అన్నారు. వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జె.పాల్‌రాజ్, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ దళిత సంఘాల నాయకులు బంకా కిషోర్ బాబు, దాములూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రాజకీయ నాయకుడి లాగా వ్యవహరింస్తున్న స్పీకర్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాజ్యాంగ బద్ధమైన అసెంబ్లీ స్పీకర్ రాజకీయ నాయకుడిలాగా వ్యవహరింస్తున్నారనీ టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులు విమర్శించారు. సత్తెనపల్లి ఎన్టీఆర్ భవన్‌లో లీగల్ సెల్ నాయకులు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ దోరణి హుందా లేదరని పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య అన్నారు. ప్రస్తుత స్పీకర్ తమ్మినేని సీతారాం ఒక రాజకీయ పార్టీ నాయకునిగా అసెంబ్లీలో ఆయన వ్యవహరిస్తున్నారు తప్పా ఆ పదవి రాజ్యాంగ బద్ధమైన పదవి అని ఆయన ఏనాడూ భావించిన దాఖలాలు లేవని అన్నారు. సమావేశంలో న్యాయవాదులు అనుమోలు జయరాం, కొల్లా వెంకటేశ్వరరావు, బత్తుల ఆదినారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, బొక్క సంగీతరావు, షేక్ జానీ ఖాజావలి, గుంటూరు వసంత పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నాదెండ్ల మండల అధ్యక్షునిగా సాంబశివరావు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండల కేంద్రం నాదెండ్లకు చెందిన కొనికి సాంబశివరావు ఆంధ్రప్రదేశ్ బి.సి. సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా నియమితులయ్యారు. నాదెండ్ల రామాలయం కూడలిలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మురళి, కార్యదర్శి గన్నవరపు వెంకటరావు, నియోజకవర్గ అధ్యక్షులు కాకుమాను రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రూపేష్ గౌడ్ పాల్గొన్నారు.

జగన్‌ను సాగనంపేందుకు సమాయత్తం

ప్రజాశక్తి - పెదకూరపాడు

తుగ్లక్ సీఎం జగన్ పాలనను ఇక సాగనంపేందుకు అందరూ సమాయత్తం కావాలని టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి అబ్బరాజుపాలెంలో 'మన ఇంటికి మన కొమ్మాలపాటి' కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధి కావాలంటే సీఎంగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా కొమ్మాలపాటి శ్రీధర్‌ను గెలిపించాలని కోరారు. టిడిపి మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో అందరూ టిడిపికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, మద్దినేని సత్యం, వడ్లమూడి అప్పారావు, గంగినేని లీలావతి, షేక్ ముంతాజ్, ఎలమంచిలి అరుణ, కొండవీటి ప్రసాద్, మోదుగుల చంద్రం, ఘట్టమనేని భాస్కర్, సరిపూడి కష్ణకుమారి, మక్కెన సాగర్, నెల్లూరి మల్లికార్జున్, వెల్లలచెరువు సురేష్, రాయపాటి మహంకాళి పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్లో అధికార, ప్రతిపక్షాల ఆందోళన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మున్సిపల్ ఖజానాలో ప్రజాధనం దోపిడీ అవుతోందని, సాక్షాత్తు మున్సిపల్ సిబ్బందే దొంగల్లా దోచేస్తున్నారని 4వ వార్డు టిడిపి కౌన్సిల గంగా శ్రీనివాసరావు ఆరోపించారు. మున్సిపల్ అత్యవస కౌన్సిల్ సమావేశం ఛైర్మన్ రఫాని అధ్యక్షతన మంగళవారం జరిగింది. కౌన్సిలర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపాలిటీకి జమ కావాల్సిన సొమ్ము ఉద్యోగుల జేబుల్లోకి చేరిందని అన్నారు. సాక్షాలతో సహా పట్టుబడ్డ వారిని ఏమి చేశారని ప్రశ్నించారు. తాజాగా రూ.13 లక్షలు నగదు పక్కదారి పట్టినట్లు తెలుస్తోందన్నారు. మున్సిపాలిటీ ఔట్సోర్సింగ్ విభాగంలో జీతాలు తీసుకుంటూ వైసిపి పార్టీ ఆఫీసు, మంత్రి

ఛైర్మన్ పోడియం వద్ద ఆందోళన చేస్తున్న విలీన గ్రామాల కౌన్సిలర్లు

రజిని కార్యాలయంలో పనిచేస్తున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో విలీనమైన మానుకొండవారిపాలెం, పసుమర్రు, గణపవరం కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ గ్రామాల పరిస్థితులు మారుతాయని ఊహించామని, ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధి జరగకపోగా, సమస్యలు పెరిగాయని చెప్పారు. ఎన్నోసార్లు మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్ల దృష్టికి తీసుకెళ్ళినా కిమ్మనకుండా ఉన్నారన్నారు. అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల ఆరోపణలు, ఆందోళనల నడుమ అజెండాలోని 5 అంశాలను ఆమోదించినట్లు ఛైర్మన్ ప్రకటించారు. ఈ సందర్భంగా 10వ వార్డు వైసిపి కౌన్సిలర్ బేరింగ్ మౌలాలీ మాట్లాడుతూ పట్టణంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా శిలా ఫలకాలు ఏర్పాటు చేయటం లేదని అన్నారు. 34వ వార్డులో కమ్యూనిటీ హాలులో కొంతభాగాన్ని ఫంక్షన్ హాలుగా మార్పు చేయాలని కౌన్సిలర్ వడితే కోట్యానాయక్ కోరారు.

విలీన గ్రామాలపై చిన్నచూపు...

మున్సిపాలిటీలో విలీన గ్రామాలపై చిన్న చూపు స్థూఅటున్నారని ఆయా వార్డుల కౌన్సిలర్లు ఛైర్మన్ పోడియం ఎదుట బైఠాయించి తమ నిరసన తెలిపారు. పసుమర్రు 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు మాట్లాడుతూ గొర్రెల మండి రోడ్డు నుండి పసుమర్రుకు వెళ్లే రోడ్డుకు అడ్డుగా మంత్రి విడదల రజిని మామ లక్ష్మీనారాయణ గోడను నిర్మించి పెద్దమొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. వీటికి సమాధానాలు చెప్పకుండా ఛైర్మన్ సమావేశాన్ని ముగించారు.

సమస్యల పరిష్కారం కోసం రేపు ఆశాల చలో విజయవాడ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఈనెల 8వ తేదీ ఆశ వర్కర్లల సమస్య లు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం డాక్టర్ ప్రభావతికి అదేవిధంగా కరాలపాడు పీహెచ్సీ డాక్టర్ నాగిరెడ్డికి సమస్యల తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటి యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కరోనా మహమారి విలయ తాండనం చేస్తుంటే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించిన ఆశ వర్కర్లని ప్రభుత్వం మరిచిపోయిందని ఆయన విమర్శించారు.కరోనా సమయంలో చనిపోయిన వారికి 50 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తామని ఒక్క పైసా కూడా ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల ఉసిరిపోసుకున్నాయని ఆయన ఎద్దేవ చేశారు.ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని దశల వారీగా ఆందోళన లు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, అర్హతను బట్టి ఏఎన్ఎం ప్రమోషన్ కల్పించాలని ,క్యాజువల్ , మెడికల్ లీవులు, పండగ సెలవులు అమలు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని ,తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 8వ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శైలజ, వెంకటలక్ష్మి ,బాజీబీ ,రాజేశ్వరి, పద్మ,,రాజ్యలక్ష్మి ,హాఫీజ , సైదమ్మ, చంద్ర మరియు సిఐటియు మండల అధ్యక్షులు సంపతి వెంకటకష్ణ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులతో మాట్లాడుతున్న జెసి శ్యాం ప్రసాద్

రేషన్ సరుకులను సద్వినియోగం చేసుకోవాలి : జెసి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ బియ్యం ఫోర్టిఫైడ్ గోధుమపిండి పంచదార సరుకులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ అన్నారు. నరసరావుపేట మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఎం. డి.యు వాహనాల ద్వారా జరుగుతున్న రేషన్ పంపిణీ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. నిత్యావసర సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా ఎండియు వాహనదారులు నిర్ణీత సమయంలో నిర్ణిత ప్రాంతంలో సరుకులు సక్రమంగా ఇస్తున్నారా లేదా ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని లబ్ధిదారులకు సూచించారు. వాలంటీర్ తప్పనిసరిగా వాహనం వెంట ఉండి సరుకులు పంపిణీ చేయించాలని ఆదేశించారు. కార్డుదారులకు పంపిణీ చేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యం లో ఫోలికె,విటమిన్-బి 12, ఫోలిక్ యాసిడ్ కలిగి ఉండటం వలన ఆరోగ్యకరమైన పోషక విలువలు ఆహారంలో అందుతాయన్నారు. లబ్ధిదారులు ఎవరైనా నిత్యావసర సరుకులను అమ్ముకోవాలని చూస్తే వారి రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

ఎమ్మెల్యే ప్రోద్బలం, పోలీసుల సహకారంతోనే దాడి : అరవిందబాబు

ప్రజాశక్తి - నరసరావుపేట

రొంపిచర్ల మండలం తురుమెళలో టిడిపి కార్యకర్త గొల్లపూడి శ్రీనివాసరావుపై వైసిపి కార్యకర్తలు విచక్షణారహితంగా దాడి చేసి రెండు కాళ్లు విరగ్గొట్టారని, వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రోద్బలం, పోలీసుల సహకారంతోనే ఐదుగురు వైసిపి నాయకులు గొల్లపూడి రామారావు,గొల్లపూడి కొండయ్య, తిరుమల చంచారావు, తిరుమల కోటేశ్వరరావు, ఒక గుర్తు తెలియని వ్యక్తి శ్రీనివాసరావుపై దాడి చేశారన్నారు. దాడికి తురుమెళ్ళ గ్రామ సర్పంచ్ గాజుల మాణిక్యరావు, గాజుల చిన్న కోటేశ్వరరావు, కాటం నాగాంజనేయులు సహాయ సహకారాలు అందించారని ఆరోపించారు. దాడి చేసిన వారి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తురుమెళ్లలో ఎస్సీ సామాజికవర్గంపై దాడులు జరుగుతున్నాయని ఎస్పీకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదర్నారు. ఎమ్మెల్యే మాటలు విని వైసిపి గుండాలు రెచ్చిపోయి టిడిపి కార్యకర్తల పై దాడులు చేస్తే టిడిపి అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి రొంపిచర్ల మండల అధ్యక్షులు పులుకూరి జగ్గయ్య, నరసరావుపేట మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బారావు, లింగరావు, న్యాయవాదులు సీతారామాంజనేయులు, సురేష్, చక్రపాణి, మడక ప్రసాద్, పాపారావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని పలుదేవర్లపాడు, గోళ్ళపాడు, ముప్పాళ్ల గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం.రాంబాబు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నాటికి పోలింగ్ బూత్ ల వద్ద బారికేడ్లు ఏర్పాట్లు చేయాలనీ,పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.మండలంలో సమస్యాత్మక ప్రాంతాల మీద దష్టి పెట్టాలన్నారు.ఆయన వెంట ఎస్ఐ హాజరతయ్య,కానిస్టేబుల్ మురళి తదితరులు ఉన్నారు.

చనిపోయిన వారి ఓట్లు ఎందుకు తొలగించలేదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : ఓటర్ల జాబితా లో చనిపోయిన వారి ఓట్లు ఎందుకు తొలగించలేదని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్డీఓ ను ప్రశ్నించారు.సత్తెనపల్లి ఆర్డీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.అసిస్టెంట్ ఎన్నికల అధికారి మరియు ఆర్డీఓ వి.మురళీ కష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 22జనవరి 2024న ప్రచురితమైన ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉందని అన్నారు.టిడిపి నాయకులు మక్కపాటి రామచంద్రరావు మాట్లాడుతూ ఓటర్ల జాబితా లో చనిపోయిన వారి ఓట్లు భారీగా ఉన్నాయని వాటిని ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా లో డోర్ నెంబర్లు వారిగా వరుస క్రమంలో కాకుండా ఓట్లు జిగ్ జాగ్ ఉన్నాయని వాటిని సరిచేయాలనిఅలాగే . ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఓట్లు జాబితాలో చేర్చలేదని ఆర్డీఓ మురళీ కష్ణ దష్టికి తీసుకెళ్ళారు. విచారించి చనిపోయిన వారి ఓట్లు తొలగిస్తామని అర్హులైన ఓట్లు కూడా జాబితాలో చేరుస్తామని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు ఆళ్ళ సాంబయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మూర్తి మున్సిపల్ కమిషనర్ కె షమీ తహసిల్దార్ ఉషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
గుంటూరు జిల్లా
బుధవారం 7 ఫిబ్రవరి 2024

రేపు ఆశాల చలో విజయవాడ జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పెదకాకాని

ఆశాల సమస్యల పరిష్కరించాలని 8వ తేదీన చలో విజయవాడ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ శివాజి తెలిపారు. మంగళవారం పెదకాకాని పిహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఆశాలకు కనీస వేతనాలు చెల్లించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు తదితర సమస్యల పరిష్కారానికి చలో విజయవాడకు పిహెచ్‌సి లోని ఆశాలు పాల్గొంటారని వినతి పత్రంలో తెలిపారు. ఈసందర్భంగా ఎన్ శివాజి మాట్లాడుతు పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలను ప్రభుత్వం కార్మికులుగా గురించాలన్నారు. ఆశావర్కర్లను విలేజీ క్లీనిక్‌లలో ఉదయం 9గంటలనుండి సాయంత్రం 5గంటల వరకు ఉండాలని, ఉదయం, సాయంత్రం రెండు సార్లు రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు.సెలవులు లేక వారు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడను జయప్రదం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న ఎన్ శివాజి

అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభం

చంద్రబాబు అరెస్టుతో గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి

రేవేంద్రపాడులో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

ప్రజాశక్తి - దుగ్గిరాల

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లో తెరిపిస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 368 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు మూసివేసి పేద ప్రజల పొట్ట కొట్టారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్వచ్ఛంద సేవా సంస్థలు 140 అన్న క్యాంటీన్లు నడుపుతూ పేదలు ఆకలి తీరుస్తున్నారని వారిని అభినందించారు. కార్యక్రమంలో కేశంనేని శ్రీ అనిత కేసినేని వాసు బాబు కాసర్నేని జస్వంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాయం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక సెప్టెంబర్ 12 తేదీన గుండెపోటుతో మరణించిన దుగ్గిరాల గ్రామానికి చెందిన కన్నెగంటి మోహన్ రావు కుటుంబాన్ని, శృంగార పురం గ్రామంలో శౌరి కుటుంబానికి రూ.3లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మనో ధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో కన్నెగంటి నాగేశ్వరరావు తోటకూర సీతారామయ్య గూడూరు వెంకటరావు పార్వతినేని హర్ష వల్లూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి రూరల్

మంగళగిరి రూరల్ మండలం, చినకాకాని గ్రామంలో కార్యకర్త అనుమోలు బసవరాజు కుటుంబాన్ని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పరామర్శించారు. బసవరాజు చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి యోగక్షేమాలు అడిగి, వారి కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. పెద్దవడ్లపూడి గ్రామములో శివాలయం సెంటర్‌లో నారా భువనేశ్వరికి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రామస్తులు స్వాగతం పలికారు. కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్య, జనసేన పార్టీ అధ్యక్షుడు నడపన దుర్గారావు, మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, మొద్దుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చినకాకానిలో ఆర్థిక సాయం అందజేస్తున్న భువనేశ్వరి

షర్మిల యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పదేళ్లుగా ప్రాంతీయ పార్టీల పదవీ కాంక్షకు బలిపశువుగా మారిన ఆంధ్రుల ఆకాంక్షలకు భరోసా కల్పించటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్ షర్మిలా చేస్తున్న రాష్ట్ర పర్యటనను జయప్రదం చేయాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు జక్కా రవీంద్రనాథ్ కోరారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడారు. 7వ తేదీన సాయంత్రం 5 గం'లకు బాపట్ల పట్టణంలో భారీ రోడ్డుషో, 8వ తేదీ గురువారం ఉదయం 10 గం'లకు తెనాలి తాలూకా కొలకలూరు గ్రామంలో నిర్వహించే రచ్చబండ ,కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

ఆటోనగర్ పేరుతో మోసం చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

ఎన్నికల సమయంలో ఆటోనగర్ పేరుతో ఎమ్మెల్యే రోశయ్య రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. నిడుబ్రోలులో ప్రయివేట్ వ్యక్తుల భూమిలో శాశ్వత ఆటో నగర్ ఏర్పాటుకు సన్నాహాలు చేయటం ఎంతవరకు సమంజసం అన్నారు. గతంలో దేవస్థానం భూమిలో ఆటో నగర్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే రోశయ్య ఇచ్చిన హామి ఏమైందిదని ప్రశ్నించారు.

ఆటోడ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయాలని ఆర్‌సిఎంఎం జనరల్ సెక్రటరీ లాల్‌బాషా డిమాండ్ చేశారు. మంగళవారం నేషనల్ డ్రైవర్స్ డేను పురస్కరించుకుని తాడేపల్లి నులకపేటలో డ్రైవర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు నేతాజీ చంద్రబోస్‌కు డ్రైవర్‌గా పని చేసిన కల్నల్ నిజాముద్దీన్‌కు శత్రువులు తన ఒంట్లో మూడు బుల్లెట్లు పేల్చినా వెనకడుగు వేయకుండా వృత్తి ధర్మం పాటించారని కొనియాడారు. కరోనా సమయంలో కూడా ఆటోడ్రైవర్లు తమ ప్రాణాలకు తెగించి ప్రయాణికుల రాకపోకలు కొనసాగించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాల్‌బాషాను ఘనంగా సన్మానించారు.

తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో పట్టణంలోని మహానాడు 22వ రోడ్డుకు చెందిన సిబి కనకదుర్గకు మంగళవారం తోపుడుబండి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె బుడే, సైదా హుస్సేన్, కృష్ణవేణి, అక్బర్, సిహెచ్.పుష్పలత, ఎం.విశాల తదితరులు పాల్గొన్నారు.

9న ఆలపాటి, వెలగా పురస్కారాల ప్రదానోత్సవం

ప్రజాశక్తి-తెనాలి : పట్టణానికి చెందిన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ డి.శారద, మధుర గాయకులు వెంపటి సత్యనారాయణ ఆలపాటి కళాపీఠం ఆధ్వర్యంలో ఆలపాటి రవీంద్రనాత్, వెలగా వెంకటప్పయ్య పురస్కారాలను అందుకోనున్నారు. ఈనెల 9న ఉదయం పది గంటలకు స్థానిక శాఖా గ్రంధాల యంలో ఆలపాటి కళాపీఠం ఆధ్వర్యంలో ఆలపాటి రవీంద్రనాథ్, కళావతి దంపతుల సంస్మరణ సభ నిర్వహించనున్నారు. రవీంద్రనాద్ 1940 దశకంలో జ్యోతి, రేరాణి, కినిమా, మిసిమి వంటి పత్రికలు నడిపి ప్రశంసలందుకున్నారు. ఆయనతో పాటు గ్రంధాలయ పితామహులుగా, బాలసాహితీవేత్తగా పేరొందిన డాక్టర్ వెలగా వెంకటప్పయ్య స్మారక పురస్కా రాలను డాక్టర్ డి.శారద, వెంపటి సత్యనారాయణలకు అందించనున్నట్లు ఆలపాటి కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు మంగళవారం తెలిపారు.

నెహ్రూ నికేతన్ వ్యవస్థాపకులకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలి :స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ విద్యాసంస్థలు ఆవిర్భవించి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా సర్ణోత్సవాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా మంగళవారం విద్యాసంస్థల వ్యవస్థాపకులైన ప్రకాశరావు దాసరి, రంగలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో మురళీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ఎన్నో వ్యవప్రయాసలకోర్చి విద్యాసంస్థలను స్థాపించి, ఎంతో అంకితభావంతో వాటిని అభివృద్ధి చేసిన తమ తల్లిదండ్రులు ప్రకాశరావు, రంగలక్ష్మి దంపతులు అభినందనీయులన్నారు. వారి స్ఫూర్తితో విద్యాసంస్థల అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషిచేస్తా మన్నారు. విద్యాసంస్థల అభివృద్ధికి సహకరించిన విద్యా ర్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలపారు. వ్యవస్థాప కులను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అలాగే 25 సంవత్సరాలుగా విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని కూడా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకాశరావు, రంగలక్ష్మి దంపతులను సత్కరిస్తున్న నెహ్రూనికేతన్ బృందం

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మంగళవారం అర్బన్ సిఐ పి భాస్కర్ పరిశీలించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం, ఎస్ డబ్ల్యూ కార్యాలయాల్లోని 176, 177, 178 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో భాగంగా ప్రతి కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు నివేదించాలని మీడియాకు తెలిపారు.

ప్రజాశక్తి - కొల్లిపర

పోలింగ్ బూత్ లో మౌలిక వసతుల పట్ల దృష్టి సారించాలని తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ అన్నారు మంగళవారం మం డలంలోని అత్తోట శివలూరు కొల్లిపర తదితర గ్రామాలలోని పోలింగ్ బూత్ లను తాసిల్దార్ శ్రీనివాసులు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేసి పోలింగ్ సవ్యంగా జరిగేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం అయ్యారు. జగనన్న కాలనీలోని నివేసస్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో జాప్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరావు ఆర్ఐ శ్రీనివాస రావు బిఎల్వోలు పాల్గొన్నారు.

ఎకలవ్యుని విగ్రహం వద్ద నివాళి

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

గురువు లేని విద్యతో గురి చూసి కొట్టిన ఏకైక వ్యక్తి ఎరుకుల జాతికి మూలపురుషుడు ఏకలవ్వుడని వైసిపి ఎస్టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ గోపి అన్నారు. పొన్నూరు పట్టణం గుంటూరు బస్టాండ్ వద్ద నూతనంగా నిర్మించిన ఏకలవ్యుని విగ్రహానికి దేవరకొండ గోపి ఆధ్వర్యంలో ప్రతిరోజు పూలమాల వేసే కార్యక్రమంలో భాగంగా డి. శ్రీను, డి. నాగేశ్వరరావు లు మంగళవారం పూలదండలు వేశారు.

రత్నాల చెరువులో చిరంజీవి పర్యటన

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి చేపట్టిన "గుడ్ మార్నింగ్ మంగళగిరి" కార్యక్రమంలో బాగంగా మంగళవారం మంగళగిరి టౌన్ 21వ వార్డు రత్నాల చెరువులో పర్యటించి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ార్యక్రమంలో మల్లవరపు సుధారాణి, బియ్యం శ్రీను, మహమ్మద్ ఫిరోజ్, ఆకురాతి రాజేష్, పాలేటి కష్ణవేణి, తోటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు యూపీహెచ్‌సీలో సురక్ష వైద్య శిబిరం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఈనెల 7వ తేదీన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి అనూష అన్నారు. ఈ మేరకు మంగళవారం వివరాలను ఆమె వెల్లడించారు. ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తామని, ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి ఎఎన్‌యు రంగస్థల ఉత్సవాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని డిపార్ట్మెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్, సినిమా, టీవీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు రంగస్థలం ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు విభాగం డీన్ డాక్టర్ జి. అనిత తెలిపారు. ఏఎన్ యు రంగ్ మంచ్ పేరుతో నిర్వహించే ఈ రంగస్థలం ఉత్సవ పోటీలలో ఏఎన్‌యు విద్యార్థులతో పాటు ఇతర రంగస్థలం నటులు కూడా వారి ప్రదర్శనను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5.30 గంటల నుంచి వర్సిటీలో ఉన్న ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఈ ప్రదర్శనలు జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విసి ఆచార్య పి .రాజశేఖర్, రెక్టర్ ఆచార్య పి. వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి .కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. స్వరూపారాణి, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఈ. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రంగస్థలం విభాగం గౌరవ ప్రొఫెసర్ డాక్టర్ భూషణ్ పర్యవేక్షణ చేయనున్నట్లు అనిత తెలిపారు.

ఒబిఇ విద్యా విధానంలో బోధనకు మరింత పదును

ప్రముఖ విద్యావేత్త డాక్టర్ మెండర్స్ జాకబ్

ప్రజాశక్తి - గుంటూరు

అవుట్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఒబిఇ) విద్యా విధానం, ప్రశ్నాపత్రాల రూపకల్పన ద్వారా అధ్యాపకులు మరింతగా నిష్ణాతులుగా మారవచ్చని ప్రముఖ విద్యావేత్త, ఐపిఎస్సీ సొల్యూషన్స్ కేరళ, చైర్మన్ డాక్టర్ మెండస్ జాకోబ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో ఐక్యూఏసి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా కళాశాల ఐసిఎస్ఆర్ సొల్యూషన్‌తో ఒబిఇ ఇంప్లిమెంటేషన్ అండ్ క్వశ్చన్ బ్యాంక్ ప్రిపరేషన్ ఒప్పంద పత్రాలను మంగళవారం మార్చుకున్నారు. అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించే సదస్సు మొదటి రోజు సమావేశంలో డాక్టర్ జాకబ్ మాట్లాడారు. ఆన్‌లైన్ విధానం ద్వారా పరీక్షా పత్రాలు రూపకల్పనలో ఒబిఇ ఎడ్యుకేషన్ అనుసరించడం ఎకడమిక్ కరిక్యులంను సులభతరం చేసుకోవచ్చని చెప్పారు. బ్లూమ్ టెక్సనోమి ద్వారా గుర్తుంచుకోవటం, అర్థం చేసుకోవడం, అనువర్తనం, విశ్లేషణ, పోలిక, కొత్త ఆలోచనల రూపకల్పన, సజనాత్మకత వంటి ఆరు అంశాల ద్వారా విద్యార్థులకు అధ్యాపకుల బోధన ద్వారా స్వయంగా వారంతా వారి తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే వారుగా తీర్చిదిద్దుకుంటారని వివరించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్, ఇన్చార్జి ఆర్జెడి డాక్టర్ వి.రమజ్యోత్స్న కుమారి మాట్లాడుతూ ఆన్‌లైన్ పరీక్ష విధానాన్ని రూపొందించుకోవడంలో రాష్ట్రంలోనే ప్రభుత్వ మహిళా కళాశాల మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసి కో- ఆర్డినేటర్ డాక్టర్ డి.మధుసూదనరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.విజయశ్రీ, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.విజయకుమారి, డాక్టర్ జి.మల్లికార్జునరావు, హెచ్ఒడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొంటే చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - గుంటూరు

ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ జనవరి 22 తర్వాత అందిన ప్రతి ఫారంను సూపర్వైజరి అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి ఆమోదం కోసం ఫార్వర్డు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు తగిన విధంగా అధికారులకు విధులు కేటాయిస్తున్నామని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాల్లో అందించిన ఫిర్యాదులు, అర్జీలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, క్షేత్ర స్థాయి పరిశీలనకు బిఎల్ఓలకు పంపాలని ఆదేశించారు. గత వారం రోజుల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి 1143, పశ్చిమ నియోజకవర్గం నుండి 1645 వివిధ ఫారాలు అందాయని, వాటిని ఆయా బిఎల్ఓలు ఎన్నికల నిబంధనల మేరకు పరిశీలించాలని, సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేస్తారని సూచించారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, డి.వెంకటలక్ష్మి, ప్రదీప్ కుమార్, సూపరిండెంట్లు సాంబశివరావు, ప్రసాద్, పద్మ, టిడిపి నుండి ఓంకార్, వైసిపి నుండి జాన్‌బాబు, బీఎస్పీ నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరరావు, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, కాంగ్రెస్ నుండి జానిబాష పాల్గొన్నారు.

10,11 తేదీల్లో పల్నాడు జిల్లాలో కొండవీడు ఫెస్ట్

కొండవీడు కోటపై ఉత్సవాలు - పలు పోటీల నిర్వహణ

విజయవంతం చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో చారిత్రాత్మక పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా కొండవీడు ఫెస్ట్-2024ను ఘనంగా నిర్వహిస్తున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ తెలిపారు. మంగళవారం నరసరావు పేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు విషయాలు వెల్లడించారు. పల్నాడు జిల్లాలో చారిత్రక, సాంస్కృతిక పరంగా, పర్యాటక ప్రాంతాలు ఎంతో విశిష్టత కలిగిన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని, అమరావతి మొదలుకొని నాగార్జున సాగర్ వరకు చాలావరకు పర్యాటక పరంగా అభివృద్ధి చెంది ఉన్నాయని, మరికొన్నిటిని అభివృద్ధి చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. పర్యాటక పరంగా అమరావతి, కొండవీడు కోట, కోటప్పకొండ, నాగార్జున సాగర్, ఎత్తిపోతల, పులిచింతల, దైద, గుత్తికొండ బిలం, చేజర్ల, దుర్గి శిల్పకళ, మాచర్ల చెన్నకేశవ స్వామి ఆలయం, వెన్న ముద్ద వేణుగోపాల స్వామి టెంపుల్ (చంఘీజ్ ఖాన్ పేట) ఇలా ఎన్నో పర్యాటక ప్రాంతాలకు నిలయంగా పల్నాడు జిల్లా అవతరించిందన్నారు. కొండవీడు కోటను పర్యాటక పరంగా అభివృద్ధి చేస్తే జిల్లాకు చుట్టు పక్కల జిల్లాల నుంచి, పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని, ఆ లక్ష్యంతో కొండవీటి కోటను అభివృద్ధి చేశామని, కొండవీటి కోటలో ఉత్సవాలు నిర్వహిస్తే ఆ తరహా పర్యాటక అభివృద్ధికి, బాటలు వేసినట్లు అవుతుందని ఆలోచన చేసామన్నారు. ఆ ప్రాంతమంతా

అటవీ ప్రాంతం కావడంతో ఫారెస్టు అధికారుల సహకారంతో సుమారు రూ 4 కోట్లు ఖర్చు చేసి పర్యాటకులకు వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కొండవీటి ప్రాంతాన్ని పరిపాలించిన రెడ్డి రాజులు 12,13 శతాబ్దంలో కొండవీడును పరిపాలించారని గుర్తు చేసుకుంటూ "కొండవీటి ఫెస్ట్ - 2024" ఉత్సవాల సందర్భంగా కొండవీడు కోటను సందర్శిస్తే బాగుంటుందని అక్కడికి వచ్చే సందర్శకుల కోసం యువత, చిన్న పిల్లలు, పెద్దల కోసం ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణంలో అడ్వెంచర్ లాగా చేస్తే ఆ జ్ఞాపకాలతో కొండవీడు ప్రాంతాన్ని అభివృద్ధి చేసే విధంగా వారు వెళ్లి ఇంకొంత మంది పర్యాటకులతో చెప్పి తీసుకువచ్చే విధంగా దీనిని తీర్చిదిద్దామన్నారు. కొండవీడు కోటలో ప్రధానంగా ట్రెక్కింగ్, రాక్ లైనింగ్, షూటింగ్, ఆర్చరీ, కొండపైన చెరువును బోటింగ్, కయా కింగ్, ఫిషింగ్, హార్సింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఇది ఎప్పుడు అలానే ఉండేలా తీర్చిదిద్దడం జరిగిందని పర్యాటకులు రాత్రి విడిది చేసేందుకు "నైట్ క్యాంప్" అక్కడే ఒక టెంట్‌ను మరియు భోజన వసతులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ జోన్ అయినందున జంతువులకు ఎటువంటి ప్రాణహాని లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొండవీటి ప్రాంతాన్ని ఒక జాతరలా నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పల్నాడు జిల్లాతో పాటు పొరుగు జిల్లాలైన గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ప్రకాశం జిల్లాల నుండి పర్యాటకులు అధికంగా వచ్చే అవకాశం ఉండడంతో శెలవు దినాలైన 10,11 తేదీలలో ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకంగా హెలీ రైడ్, పారా రైడ్, హార్స్ రైడ్ లు ఏర్పాటు చేస్తున్నామని హెలీ రైడ్ కు రూ . 4 వేలు, పారా రైడ్ కు రూ. 2 వేలు, హార్స్ రైడ్ రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఉత్సవాల తరహాలో చిన్నపిల్లల కోసం ఆట వస్తువులతో క్రీడా ప్రాంగణం ప్రత్యేకంగా మరిన్ని పరికరాలు తెప్పిస్తున్నామన్నారు. పూల తోటలతో పాటు ఇసుకను ఏర్పాటు చేయించి అందులో సైతక శిల్పం తరహాలో ఆర్ట్ గీసేలా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. క్లాసికల్, వెస్ట్రన్ డాన్స్ పోటీలను నిర్వహించి ప్రతిభ చాటిని వారికి ప్రథమ రూ. 10,116, ద్వితీయ రూ. 5,116, తృతీయ బహుమతులు రూ.2.500లు ఇవ్వనున్నట్లు తెలిపారు. .ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా "కొండవీడు "ఫెస్ట్-2024" తీర్చిదిద్దుతామని, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎఎన్‌యు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల

డ్యూయల్ డిగ్రీ ఇంజినీరింగ్ చేసేందుకు అవకాశం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి డ్యూయల్ డిగ్రీ ఇంజనీరింగ్ కోర్సులు చదివేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తు నోటిఫికేషన్‌ను డాక్టర్ జి. అనిత విడుదల చేశారు. ఇంటర్మీడియట్ లేదా 10 ప్లస్ 2 పూర్తి చేసిన వారు బీటెక్ ప్లస్ ఎం .టెక్ కలిపి డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాంలో ప్రవేశాలు పొందవచ్చునన్నారు. ఇందులో సిఎస్ఈ , ఈ సి ఈ, ట్రిబుల్ ఈ, సివిల్, డాటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, మెకానికల్ ఇంజనీరింగ్ వంటి కోర్సులలో విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కోర్సులు సెల్ఫ్ సపోర్టు విభాగం కింద నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కోర్సుల వివరాలు, దరఖాస్తుల కోసం యూనివర్సిటీ వెబ్ సైట్ సంప్రదించాలని సూచించారు. అభ్యర్థులకు తగు సమాచారం నిమిత్తం 086323 46138, 171, 9440258811, 9440258822 నంబర్లను కూడా సంప్రదించవచ్చునని డాక్టర్ అనిత పేర్కొన్నారు.

లైటింగ్ డిజైన్ లాంగ్వేజ్ పై వర్క్ షాపు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్కిటెక్చర్ కళాశాలలో లిలైటింగ్ యాజ్ ఎ డిజైన్ లాంగ్వేజ్‌లి అనే అంశంపై మూడు రోజుల వర్క్ షాపు మంగళవారం ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య పి .రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్కిటెక్చర్ విద్యార్థులు తమ నమూనాలను తయారు చేసే సమయంలో లైట్ మరియు సౌండ్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సరైన వెలుతురు ఉన్నప్పుడే జీవజాలంలో చైతన్యం వెల్లివిరుస్తుందన్నారు. ప్రస్తుతం మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఆర్కిటెక్చర్ విద్యార్థులు తగు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా కొత్త కొత్త అనుభూతులు, వినూత్న ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక దృశ్య రూపాలను ఆవిష్కరించే క్రమంలో ఆర్కిటెక్చర్ విద్యార్థులకు నైపుణ్యాలు మెండుగా ఉండాలని సూచించారు. విజయవాడ మునిసిపల్ కమిషనరేట్ డిప్యూటీ ప్లానర్ కె. అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆర్కిటెక్చర్ సిల్వర్ లాంటిదని, క్రియేటివిటీ బంగారం లాంటిదని ఈ రెండు కలిస్తే అద్భుతమైన అంకురార్పణ చేయవచ్చునన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఈ. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సరైన వెలుతురు లేనట్లయితే దాని ప్రభావం మన దైనందిక జీవితంలో ఎక్కువ ఉంటుందని, కొంతవరకు మానసిక ఒత్తిడికి అదే కారణం కూడా అవుతుందన్నారు. మూడు రోజుల ఈ వర్క్ షాప్ లో ఇండోర్, ఔట్ డోర్ లైటింగ్ పై అవగాహన కల్పించడంతోపాటు విద్యార్థులకు లైటింగ్ అరేంజ్మెంట్ పై ప్రాక్టికల్ శిక్షణ తరగతులను సుప్రసిద్ధ లైట్ డిజైనర్ తేజ్ దోషి, మార్టినా ఫా ట్టూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్క్ షాప్ కన్వీనర్ సుహిత , రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ఆర్కిటెక్చర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విసి రాజశేఖర్

విజేతలకు మేయర్ అభినందన

ప్రజాశక్తి - గుంటూరు

పతకాలు సాధించిన వారిని అభినందిస్తున్న మేయర్ , తదితరులు

క్రీడలకు గుంటూరు నగరం కేంద్రంగా మారుతుందని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్య మంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. గత నెల 19, 20, 21 తేదీల్లో రాజస్థాన్‌లో జరిగిన నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2023-24లో పతకాలు సాధించిన గుంటూరు నగరానికి చెందిన కె.జగదీశ్వరి, జె.దేశ్‌ముఖ్‌ను సంపత్ నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం అభినందించారు. జూనియర్స్ విభాగంలో గోల్డ్ జగదీశ్వరి బంగారు పతకం, సీనియర్స్ విభాగంలో జె.దేశ్‌ముఖ్ కాంశ్య పతకం సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. వీరు భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎ.సంతోష్, ఎస్.ఉమామహేశ్వరి రాజేష్, రమేష్, వైసిపి నాయకులు కె.శ్యామ్, కోట్ రంగా, వలి పాల్గొన్నారు.